

బీఆర్ఎస్‌లో చేరిన నాయకులతో ఎన్నికల ఇన్‌చార్జి కార్తీక్ రెడ్డి, ఎమ్మెల్యే కాలె యాదయ్య

## సీఎం కేసీఆర్ పాలనే శ్రీరామరక్ష

**చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య**

చేవెళ్ల రూరల్, నవంబర్ 8 : తెలంగాణలో సీఎం కేసీఆర్ పాలనే రాష్ర్టానికి శ్రీరామరక్ష అని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ వలసలతో జోరందుకుంటున్నది. బుధవారం ఇబ్రహీంపల్లి గ్రామ రెవెన్యూలోని బర్కల రాంరెడ్డి ఫాం హౌస్‌లో గుండాల, లక్ష్మీగూడ, సాయిరెడ్డిగూడ గ్రామాలకు చెందిన బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నాయకులు 200 మంది స్థానిక ఎంపీటీసీ తిప్పని సుజాతా శివారెడ్డి, యువ నాయకుడు కాంతారెడ్డి ఆధ్వర్యంలో చేవెళ్ల బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల ఇన్‌చార్జి కార్తీక్ రెడ్డి, ఎమ్మెల్యే కాలె యాదయ్య సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి గులాబీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ప్రభాకర్, వైస్ ఎంపీపీ శివప్రసాద్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మిట్ట వెంకట రంగారెడ్డి, వైస్ చైర్మన్ నర్సింహులు, మాజీ ఎంపీపీ బాల్‌రాజ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రమణారెడ్డి, కృష్ణారెడ్డి, బీఆర్ఎస్ మండల బీసీసెల్ అధ్యక్షుడు ఎదిరె రాములు, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు శేరి శివారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శివనీలచింటు, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, బీఆర్ఎస్ నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు రవికాంత్‌రెడ్డి, రైతు బంధు సమితి కౌకుంట్ల అధ్యక్షుడు నాగార్జున రెడ్డి, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శులు నరేందర్ గౌడ్, హన్మంత్ రెడ్డి, సర్పంచ్‌లు శేరి స్వర్ణలతాదర్శన్, సామ మాణిక్యరెడ్డి, భీమయ్య, లావణ్యాశంకర్, జహంగీర్, అనూషసత్తయ్య గౌడ్ పాల్గొన్నారు.

చేవెళ్లటౌన్ : ఎమ్మెల్యే కాలె యాదయ్య, ఎన్నికల ఇంచార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి సమక్షంలో మండలలోని ఆలూర్ అనుబంధ గ్రామమైన వెంకన్నగూడకు చెందిన బీజేపీ సీనియర్ నాయకుడు కొండన్నగారి రాంరెడ్డి 100మంది కార్యకర్తలతో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి గులాబీ కండువాలు కప్పి బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు.



తాండూరు: బీఆర్ఎస్‌లో చేరిన యువకులు

## కాంగ్రెస్‌లో నుంచి బీఆర్ఎస్‌లోకి..

తాండూరు, నవంబర్ 8: తాండూరు అభివృద్ధి ప్రధాతగా బీఆర్ఎస్ అభ్యర్థి రోహిత్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలనే లక్ష్యంతో నియోజకవర్గంలోని కాంగ్రెస్, బీజేపీ నేతలు స్వచ్ఛందంగా బీఆర్ఎస్ పార్టీలోకి చేరుతున్నారు. బుధవారం రోహిత్‌రెడ్డి ఆధ్వర్యంలో తాండూరు కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉదయ్‌శంకర్ గులాబీ పార్టీ కండువ కప్పుకున్నారు. ముస్లిం యూత్ రోహిత్‌రెడ్డి మేము సైతం అంటూ బీఆర్ఎస్‌లో చేరారు. అత్యధిక మెజార్టీతో రోహిత్‌రెడ్డిని గెలిపిస్తామని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ గెలుపుకు గులాబీ శ్రేణులు సైనికుల్లా పనిచేయాలని, అభివృద్ధి, సంక్షేమంతో పాటు ఎన్నికల మ్యానిఫెస్టోను ప్రజల్లో తీసుకుపోవాలని రోహిత్ రెడ్డి సూచించారు. సంపూర్ణంగా అందరు మద్దతు తెలుపడం సంతోషంగా ఉందన్నారు.

**కాశింపూర్‌లో..**

బషీరాబాద్ : ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి సమక్షంలో మండల పరిధిలోని కాశింపూర్ గ్రామస్తులు బుధవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు శంకర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్‌రాంరెడ్డి, సర్పంచ్ వెంకటయ్య, నాయకులు మాణిక్‌రెడ్డి, ఆశోక్‌గౌతమ్, తదితరులు ఉన్నారు.



పార్టీ కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి

## అభివృద్ధికి ఆకర్షితులై చేరికలు

పరిగి, నవంబర్ 8 : బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి పార్టీలో చేరుతున్నారని పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి అన్నారు. బుధవారం ఎమ్మెల్యే సమక్షంలో బుధవారం పలువురు బీఆర్ఎస్‌లో చేరారు. తెలుగుదేశం పార్టీ నాయకులు పర్శమోని బాబయ్య, దోమ శ్రీశైలం, సుబాన్, దాస్, బి.వెంకటయ్య, బి.చెన్నయ్య, ఎం.సత్యనారాయణ, మహేందర్, ఆంజనేయులు, టి.శ్రీశైలంతో పాటు 100 మంది కార్యకర్తలు, బసిరెడ్డిపల్లి, రంగాపూర్, మాదారం, చిట్యాల్ గ్రామాలకు చెందిన 50 మంది కార్యకర్తలు ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## అందరి చూపు .. బీఆర్ఎస్ వైపు..

**రాష్ట్ర సమాచార, పౌరసంబంధాలు, గనులు, భూగర్భ వనరుల శాఖల మంత్రి మహేందర్‌రెడ్డి**

కొడంగల్, నవంబర్ 8 : సీఎం కేసీఆర్ నేతృత్వంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి అందరూ బీఆర్ఎస్‌లో చేరేందుకు ముందుకొస్తున్నారని రాష్ట్ర సమాచార, పౌరసంబంధాలు, గనులు, భూగర్భ వనరుల శాఖల మంత్రి మహేందర్‌రెడ్డి అన్నారు. మంత్రి సమక్షంలో నియోకవర్గంలోని కోస్గి మండలం ముక్తిపాడ్ గ్రామానికి చెందిన బీజేపీ రాష్ట్ర నాయకుడు ఆవుటి మహేశ్ బీఆర్ఎస్ పార్టీలో చేరారు. బుధవారం మంత్రి కోస్గి మండలంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో భాగంగా చేరికలు జరిగాయి. బీఆర్ఎస్ పార్టీ, ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి చేస్తున్న నియోజకవర్గ అభివృద్ధికి ఆకర్శితులై బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు ఆవుటి మహేష్ తెలిపారు. అభివృద్ధికి ఆకాంక్షించి పార్టీలో చేరుతున్న బీజేపీ రాష్ట్ర నాయకుడికి మంత్రి గులాబీ కండువా కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ నారాయణపేట జిల్లా చైర్మన్ శ్యాసం రామకృష్ణ, స్పోర్ట్స్ అథారిటీ మాజీ చైర్మన్ అల్లిపురం వెంకటేశ్వర్‌రెడ్డితో పాటు బీఆర్ఎస్ నాయకులు ఓంప్రకాశ్, రాజేశ్ పాల్గొన్నారు.



కోస్గిలో మంత్రి మహేందర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరిన బీజేపీ రాష్ట్ర నాయకుడు ఆవుటి మహేశ్

**ఎమ్మెల్యే సమక్షంలో..**

ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి సమక్షంలో మున్సిపాలిటీ పరిధిలోని పాతకొడంగల్, దౌల్తాబాద్ మండలంలోని ఈర్లపల్లి, నందారం గ్రామాలకు చెందిన మహమూద్, ఇబ్రహీం, సుభాన్, హుస్సేన్, బాబు, చిన్న, మెగులాన్‌సాబ్, పకీరప్ప, ఆశప్ప, నాగప్ప, లాలప్ప, యాదప్ప, వెంకటప్ప తదితరులు కాంగ్రెస్, బీజేపీలకు చెందిన కార్యకర్తలు భారీగా చేరారు. స్థానిక మంజూనాథ బ్యాంకెట్‌హాల్‌లో ఎమ్మెల్యేను కలిసి బీఆర్ఎస్ పార్టీలో స్వచ్ఛందంగా చేరుతున్నట్లు వారు తెలిపారు. పార్టీలో చేరుతున్న ఆయా పార్టీల కార్యకర్తలకు ఎమ్మెల్యే గులాబీ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

# బీఆర్ఎస్ హోరు.. వలసల జోరు

- వివిధ గ్రామాలకు చెందిన ఇతర పార్టీల నాయకులు గులాబీ గూటికి
- పెద్ద ఎత్తున మద్దతు తెలుపుతున్న కులసంఘాలు
- పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానించిన మంత్రి మహేందర్ రెడ్డి, ఎంపీ రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్యేలు నరేందర్‌రెడ్డి, రోహిత్‌రెడ్డి, మహేశ్‌రెడ్డి, కిషన్‌రెడ్డి, యాదయ్య

## బీఆర్ఎస్‌తోనే ఇంటింటికీ సంక్షేమ ఫలాలు

**చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డి**



బీఆర్ఎస్‌లో చేరిన బంట్వారం నాయకులతో ఎంపీ రంజిత్ రెడ్డి

మర్పల్లి, నవంబర్ 8 : బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే ప్రతి ఇంటికీ సంక్షేమ ఫలాలు అందుతున్నాయని చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డి అన్నారు. బుధవారం బంట్వారం మండల కేంద్రానికి చెందిన జనసేన వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి బసంత్ పటేల్, బీజేపీ నాయకులు రాజుతో పాటు వివిధ పార్టీలకు చెందిన 20 మంది నాయకులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, బీఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దుర్గం చెరువు మల్లేశం ఆధ్వర్యంలో ఎంపీ సమక్షంలో గులాబీ కండువాలు కప్పుకుని బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వంలో సీఎం కేసీఆర్ చేపట్టిన సంక్షేమం, అభివృద్ధి పథకాలతో పాటు మ్యానిఫెస్టోలో పెట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు శివ, శాంతకుమార్, లక్ష్మన్, అనంతి, వెంకటేశం, బిచ్చప్ప, సంజీవ్, గోపాల్, మల్లేశం, మహేశ్, దశరథం, అనిల్, వీరేశం, శ్రీశైలం నాయకులు, తదితరులు పాల్గొన్నారు..

## కాంగ్రెస్‌కు ఓటేస్తే కష్టాలు తప్పవు

**ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి**

ఇబ్రహీంపట్నం/ ఇబ్రహీంపట్నంరూరల్, నవంబర్ 8 : కల్లబొల్లి కబుర్లుచెప్పి ప్రజలను మభ్యపెట్టడానికి ప్రయత్నిస్తున్న కాంగ్రెస్ పార్టీకి ఓట్లేస్తే కష్టాలు కొని తెచ్చుకున్నట్లేనని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. బుధవారం ఇబ్రహీంపట్నంలోని బీఆర్ఎస్‌పార్టీ కార్యాలయంలో వివిధ గ్రామాల నుంచి పెద్ద ఎత్తున పార్టీలో చేరేందుకు వచ్చిన నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. మంచాల మండలం సీపీఎం పార్టీ సీనియర్ నాయకుడు రైతు సంఘం ఉపాధ్యక్షుడు రావుల జంగయ్య, గొర్ల కాపర్ల సంఘం మండల మాజీ అధ్యక్షుడు పాలమోని నర్సింహతో పాటు 50మంది నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. ఆంబోతుతండాకు చెందిన 180మంది కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అబ్దుల్లాపూర్‌మెట్ మండల కేంద్రానికి చెందిన 100మంది కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లష్కర్‌గూడకు చెందిన 60మంది, అనాజ్‌పూర్‌కు చెందిన 50 మంది, ఆగాపల్లికి చెందిన 50 మంది, గుంతపల్లికి చెందిన 30మంది, పోచారం గ్రామానికి చెందిన కాంగ్రెస్, టీడీపీలకు చెందిన నాయకులు 25మందితో పాటు దండుమైలారం గ్రామానికి చెందిన 20మంది కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఇబ్రహీంపట్నం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.



ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు

**అబ్దుల్లాపూర్‌మెట్‌లో..**

అబ్దుల్లాపూర్‌మెట్ : బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు తోర్పునూరి ధనంజయ్యగౌడ్ ఆధ్వర్యంలో 100 మందికి కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు బుధవారం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషర్‌రెడ్డి సమక్షంలో చేరారు. ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధిని చూసి మరోసారి ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేస్తానని కోరారు. కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం సోషల్ మీడియా కన్వీనర్ పన్నీరు రాజేశ్, నాగూనాయక్, సీనియర్ నాయకులు తదితరులు ఉన్నారు. లష్కర్‌గూడ ఎంపీటీసీ సీక సాయికుమార్‌గౌడ్ ఆధ్వర్యంలో వార్డు సభ్యులు ఎండీ హమీద్, కరిమెల శ్రీకాంత్, సీనియరు నాయకులు ఎండీ హుస్సేన్‌తో పాటు 60 మంది కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే మంచిరెడ్డి సమక్షంలో చేరారు. కార్యక్రమంలో నాయకులు ఏసూరి శేఖర్, బాలయ్య, కర్రె లింగంగౌడ్, సిద్దగోని చక్రపాణి గౌడ్, ఇరుగు జగన్, గంగని రవి తదితరులు ఉన్నారు.